నేటి దినపత్రిక


# సూర్య

www.suryaa.com

17 వ వసంతంలోకి



మెదక్



సంగారెడ్డి



సిద్దిపేట

బుధవారం 27 డిసెంబర్ 2023

# వైభవంగా దత్తజయంతి

## – దర్శించుకున్న వైద్య,ఆరోగ్య శాఖ మంత్రి



ఝరాసంగం,మేజర్ న్యూస్:ఆధ్యాత్మిక కేంద్రంగా బాసిల్లుతున్న బర్దీపూర్ శ్రీ దత్తగిరి మహారాజ్ ఆశ్రమంలో జయంతి మహోత్సవాలు వైభవంగా కొనసాగుతున్నాయి. మంగళవారం శ్రీ దత్త జయంతి సందర్భంగా పలు కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు. ఈ ఉత్సవాల్లో రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ, సైన్స్ అండ్ టెక్నాలజీ శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. వారికి ముందుగా ఆశ్రమ పీఠాధిపతులు అవధూత గిరి మహరాజ్, డాక్టర్ సిద్దేశ్వర స్వామి స్థానిక నాయకులు ఆలయ రాజగోపురం వద్ద పూర్ణకుంభంతో ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం జ్యోతిర్లింగాలకు అభిషేకం నిర్వహించారు.
లోక కళ్యాణార్థం గత మూడు రోజుల నుండి నిర్వహిస్తున్న 21 హోమ గుండములలో శ్రీ దత్త యజ్ఞం, 5 హోమ గుండాలు త్రయాత్మిక శ్రీ చండి హోమాన్ని వైదిక మంత్రాలతో శాస్త్రోక్తంగా పూర్ణాహుతి కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ శ్రీ దత్త జయంతి సందర్భంగా తెలంగాణ ప్రజలందరికీ దత్తాత్రేయ జయంతి శుభాకాంక్షలు తెలిపారు. దత్తాత్రేయ స్వామి కృపా కాటాక్షలతో రాష్ట్రం మరింత అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. వారికి దత్తగిరి మహారాజ్ చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు పూలమాలలు శాలలతో ఘనంగా సన్మానించారు ఈ కార్యక్రమంలో ఝరా సంగం మండల కాంగ్రెస్ అధ్యక్షులు హనుమంతరావు పాటిల్, ఎంపీపీ దేవదాస్, ఉదయ్ శంకర్ పటేల్, వేణుగోపాల్ రెడ్డి పలువురు నాయకులు పాల్గొన్నారు.

### భక్తిశ్రద్ధలతో దత్త డోలారోహణం

శ్రీ దత్తాత్రేయ స్వామి వారి జయంతి సందర్భంగా ఆశ్రమం అవరణంలో ప్రత్యేకంగా అలంకరించిన తొట్టెలలో స్వామివారి ఉత్సవ మూర్తికి మాతృశ్రీ అనసూయ మాత ఆధ్వర్యంలో డోలారోహణ కార్యక్రమం అతి వైభవంగా నిర్వహించారు. మహిళలు డోలారోహణ కు సంబంధించిన పాటలు పాడుతూ స్వామివారిని డోలారోహణీ భక్తిశ్రద్ధలతో నిర్వహించారు.

# అయోధ్య రాముడి అక్షింతలు



పెద్ద శంకరంపేట్.. మేజర్ న్యూస్ జనవరి 1 నుండి 15వ తేదీ వరకు అయోధ్య రాముడి అక్షింతలు ఇంటింటికి పంపిణీ చేపట్టే కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని శ్రీ రామ జన్మభూమి తీర్థ క్షేత్ర ట్రస్ట్ పెద్ద శంకరంపేట బాధ్యులు జైహింద్ రెడ్డి సీతారామారావు సతీష్ గౌడ్ అన్నారు... మంగళవారం బ్రాహ్మణ సంఘం బాధ్యులతో సమావేశం నిర్వహించి గ్రామాలలో ప్రతి దేవాలయాలలో పురోహితులు ప్రత్యేక కార్యక్రమం చేపట్టి అయోధ్య రాముని అక్షింతలు ఇంటింటికి చేరేలా కృషి చేయాలని పేర్కొన్నారు.. పెద్ద శంకరంపేటలో 29వ తేదీన రామాలయం నుండి వివిధ గ్రామాలకు అయోధ్య రాముని అక్షింతల కలశాలను పంపిణీ చేయడం జరుగుతుందని.. జనవరి ఆరవ తేదీన పెద్ద శంకరంపేట పట్టణంలో ఇంటింటికి శ్రీరాముని అక్షింతలు వితరణ చేయడం జరుగుతుందని వారు వివరించారు.. జనవరి 22 తేదీన అయోధ్యలో రాముని ప్రాణ ప్రతిష్ట జరుగుతుండడంతో పెద్ద శంకరంపేటలోని రామాలయంలో అతిపెద్ద స్క్రీన్ ను ఏర్పాటు చేసి భక్తులందరికీ వీక్షించేందుకు ఏర్పాటు చేస్తున్నట్లు వారు తెలిపారు.. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం కూడా నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు.. ఈ కార్యక్రమంలో మండల బ్రాహ్మణ సంఘం బాధ్యులు కిషన్ రావు దేశ్ పాండే.. రామచంద్ర చారి . గుడి చంద్రశేఖర్ రంగన్న పంతులు.. రాయల కృష్ణ శర్మ రాజేశ్వర్.. ఫణి రామన్న పంతులు సంతోష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా అమ్మ వారి పల్లకి సేవ



పాపన్నపేట మేజర్ న్యూస్: ఏడుపాయల వన దుర్గా భవానీ అమ్మవారి పల్లకి సేవా కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ప్రతి పౌర్ణమి సందర్భంగా అమ్మవారికి పల్లకి సేవ కార్యక్రమన్ని నిర్వహిస్తుంటారు. అందులో భాగంగా మంగళవారం నాడు అమ్మవారికి పల్లకి సేవ నిర్వహించారు. ఉత్సవ విగ్రహాన్ని ఆలయ పరిసరాల్లో ఊరేగించారు. ఈ కార్యక్రమంలో ఏడుపాయల దేవస్థానం చైర్మన్ బాల గౌడ్ ధర్మకర్తలు యాద గౌడ్ మనోహర్ రఘువీర్ తో పాటు ఆలయ సిబ్బంది సూర్య శ్రీనివాస్ మధుసూదన్ రెడ్డి, , పూజారులు, ఆలయ అధికారులు, భక్తులు పెద్ద ఎత్తున అమ్మవారి పల్లకి సేవలో పాల్గొన్నారు.

### ఆరు దశాబ్దాలు గడిచిన పేదల బతుకుల్లో...

# చిరంజీవిగా కేబుల్ కిషన్




చేగుంట మేజర్ న్యూస్ :- కామ్రేడ్ కేబుల్ కిషన్ అమరుడై 63 సంవత్సరాలు గడిచినా పేద ప్రజల మనసుల్లో, వారి బతుకుల్లో చిరంజీవిగా నిలిచిన ప్రజాసేవకుడని రాష్ట్ర శాసనమండలి ఉపసభధిపతి బండ ప్రకాష్ ముదిరాజ్ కొనియాడారు. మంగళవారం చేగుంట మండలం పోలంపల్లి గ్రామం వద్ద కామ్రేడ్ కేబుల్ కిషన్ 63వ వర్ధంతి సందర్భంగా నిర్వహించిన జాతరలో ఆయన పాల్గొని నివాళులర్పించారు . ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో అయన మాట్లాడుతూ ఆరు దశాబ్దాల క్రితం పేద ప్రజలు పడుతున్న బాధలను, దోపిడీకి గురవుతున్న పరిస్థితులను గమనించి వారికి అండగా నిలబడేందుకు, పోరాడేందుకు సిద్ధమై జీవితాన్ని అంకితం చేసిన మహనీయుడు కేవల్ కిషన్ అని అన్నారు. ఆనాడు భూస్వాములు అవలంబిస్తున్న దోపిడీ విధానానికి వ్యతిరేకంగా పోరాటం సాగించాడు. భూమిలేని పేదలకు అండగా నిలిచి వారి జీవితాలలో వెలుగు నింపేందుకు దున్నేవాడిదే భూమిని చాటి చెప్పారు. పెత్తందారుల ఆధీనంలో ఉన్న భూములను భూమిలేని పేద ప్రజల చేత సాగు చేయించిన ఘనుడని అన్నారు. పేద ప్రజల హక్కుల కోసం నిర్విరామ కృషి చేశారని పేర్కొన్నారు. భూస్వాముల భూములను ఆక్రమించి పేదలకు పంపిణీ చేసి వారి జీవితాల్లో ఆనందాన్ని నింపారని తెలిపారు. కేవల్ కిషన్ పేదల పక్షాన నిలువడంతో భూస్వాములకు కంటిమీద కునుకు కరువైందని అన్నారు. పోరాటం నానాటికి పెరుగుతుండడంతో భూస్వాములంతా ఏకమై కేవల్ కిషన్ ను హతమార్చేందుకు పథకం పన్ని ,చేగుంట నుండి మెదక్ కు వాహనంపై వెళ్తుండగా పొలంపల్లి వద్ద లారీ తో యాక్సిడెంట్ చేయించి హతమార్చరు. ప్రజలు ఆరు దశాబ్దాలుగా దేవతలకు జాతర జరిపినట్లుగా కేవల్ కిషన్ మృతి చెందిన చోట గుడి కట్టి జాతర జరపడం విశేషమని పేర్కొన్నారు. జాతరను గత ప్రభుత్వం సహకారంతో ఘనంగా నిర్వహించడం జరిగిందన్నారు. ప్రతి ఏటా జాతరను కమ్యూనిస్టులు, ముదిరాజు సంఘం వారు నిర్వహించడం అభినందనీయమన్నారు. భారీ సంఖ్యలో చుట్టుపక్కల గ్రామ ప్రజలు తరలివచ్చి కేవలం కు నివాళులర్పించడం గొప్ప విషయమని తెలిపారు. ఈ కార్యక్రమంలో కేవల్ కిషన్ కూతురు డాక్టర్ వాణి ,ముదిరాజ్ సంగం జిల్లా అధ్యక్షులు రామ కిష్టయ్య, యువజన సంఘం అధ్యక్షులు పుట్టి అక్షయ్ కుమార్ ,చేగుంట మండల అధ్యక్షులు మ్యాకల పరమేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా దత్త జయంతి వేడుకలు



పెద్ద శంకరంపేట్ మేజర్ న్యూస్ : దత్త జయంతిని పురస్కరించుకొని పెద్ద శంకరంపేటలోని మాణిక్య ప్రభు దేవాలయంలో.. ప్రియాంక కాలనీలోని సంతోషిమాత ఆలయంలో సోమవారం ఉదయం నుండి భక్తులు ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు.. ఆలయ పూజారి రాయల కృష్ణ శర్మ.. గురుస్వాములు మురళి పంతులు రామచంద్ర చారి అయ్యప్ప స్వాములు స్వామివారికి అర్చన కార్యక్రమం నిర్వహించారు.. మాణిక్య ప్రభు మందిరంలో స్వామివారికి వేద బ్రాహ్మణ పండితుల మంత్రం ధ్వానలో ప్రత్యేక అభిషేకాలు పూజలు నిర్వహించారు.. పేట ఎంపీపీ జంగం శ్రీనివాస్ సర్పంచ్ అలుగుల సత్యనారాయణ బి ఆర్ ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు మురళి పంతులు.. వైస్ ఎంపీపీ లక్ష్మి రమేష్. ఎంపీటీసీ లు వీణ సుభాష్ గౌడ్.. బోండ్ల దత్తు.. తదితరులు స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు.. ఆయా దేవాలయాల్లో భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు గాండ్ల సత్యనారాయణ తమ్మలి దయానంద్.. గాండ్ల సర్వేశ్వర్ సతీష్ గౌడ్ రవివర్మ.. నరసింహ చారి దత్తు కాంతం ప్రశాంత్.. అధిక సంఖ్యలో గ్రామస్తులు పాల్గొన్నారు..

# రోడ్డు ప్రమాదంలో ఇద్దరికీ గాయాలు



పెద్ద శంకరంపేట మేజర్ న్యూస్ : మండల పరిధిలోని కోలపల్లి టోల్ ప్లాజా వద్ద నాందేడ్ నుండి హైదరాబాద్ కు వెళ్తున్న బులోరా వాహనం డివైడర్ పైకి ఎక్కడంతో ఇరువురికి గాయాలైన సంఘటన సోమవారం చోటు చేసుకుంది.. బొలెరో వాహనంలో ప్రయాణిస్తున్న ఒఖీఈంఖీ... సాదిక్ లకు గాయాలు కావడంతో ఎన్ హెచ్ ఏ అంబులెన్స్ లో పెద్ద శంకరంపేట లోని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి చికిత్స పొందుతున్నారు... పెద్ద శంకరంపేట పోలీసులు విషయం తెలిసిన వెంటనే సంఘటన స్థలానికి చేరుకొని వివరాలు సేకరిస్తున్నారు... కోలపల్లి టోల్ ప్లాజా వద్దనే అల్లాదుర్గం నుండి వస్తున్న చెరుకు లారీ మాజీ ఫ్యాక్టరీ కి వెళ్తుండగా డివైడర్ కు గుద్దుకొని చెరుకు మొత్తం పడిపోయింది... ఈ సంఘటనలో ఎవరికి గాయాలు కాలేదు.

# ప్రజా పాలనలో కాంగ్రెస్ శ్రేణులు భాగాస్వాములవ్వాలి

**-మండల వర్కింగ్ ప్రెసిడెంట్ పోచయ్య విజ్ఞప్తి**



బెజ్జంకి,సూర్యన్యూస్: కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం చేపట్టనున్న ప్రజా పాలన కార్యక్రమంలో మండలంలోని కాంగ్రెస్ శ్రేణుల భాగస్వాములవ్వాలని కాంగ్రెస్ పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ అక్కరవేణి పోచయ్య మంగళవారం విజ్ఞప్తి చేశారు.రాష్ట్రంలో పరిపాలన చేపట్టిన కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారెంటీల హామీలను అమలు చేస్తోందని..అర్హులైన లబ్ధిదారులకు సంక్షేమ పథకాలు చేర్చే బాధ్యత కాంగ్రెస్ శ్రేణులపై ఉందని పోచయ్య తెలిపారు.28 నుండి జనవరి 6 వరకు మండలంలోని అయా గ్రామాల్లో నిర్వహించనున్న గ్రామ సభల్లో అర్హులైన లబ్ధిదారులకు సంక్షేమ పథకాలు చేరేలా కృషి చేయాలని పోచయ్య సూచించారు.

# రాయికోడ్‌లో ఘనంగా నిర్వహించిన క్రిస్మస్ పండుగ వేడుకలు



రాయికోడ్ , సూర్య మేజర్ న్యూస్ ఘనంగా నిర్వహించిన క్రిస్మస్ పండుగ వేడుకలు మండల కేంద్రమైన రాయికోడ్ పాటు వివిధ గ్రామాలలో సోమవారం నాడు క్రైస్తవ సోదరులు క్రిస్మస్ పండుగ సంబరాలు ఘనంగా జరుపుకున్నారు చర్చిలలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు కేక్ కట్ చేసి ఒకరికి ఒకరు తినిపించుకొని సంబరాలు జరుపుకున్నారు యేసు క్రీస్తు జన్మదినం సందర్భంగా ముఖ్య అతిథులుగా మండల ప్రజా ప్రతినిధులు నాయకులు ఈయొక్క కార్యక్రమంలో పాల్గొన్నారు క్రీస్తు జన్మదినం శుభాకాంక్షలు తెలిపారు ఈయొక్క కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బాలాజీ నర్సింహులు ,గ్రామ సర్పంచ్ కేదార్నాథ్ పటేల్, ఎంపిటిసి మొగులప్ప, మాజీ మార్కెట్ చైర్మన్ ఏసయ్య,ఉపా సర్పంచ్ రామకృష్ణ, నాయకులు శివ కుమార్, సునీల్, సంఘ కాపరి పాస్టర్, మరియు తదితరులు పాల్గొన్నారు

# రైతు కుటుంబానికి ఆర్థిక సహాయం అందించిన జిన్నారం ఎంపీపీ రవీందర్ గౌడ్



జిన్నారం మేజర్ న్యూస్:నాల్తూర్ గ్రామంలో గొల్ల శీను,భాగ్యమ్మల పొలంలో ఉన్న గడ్డివాములు ప్రమాదవశాత్తు తలిగిపోయిన విషయాన్ని తెలుసుకున్న జన్నారం ఎంపీపి రవీందర్ గౌడ్ గ్రామానికి వెళ్లి ప్రమాద స్థలాన్ని పరిశీలించి కుటుంబానికి10,000 రూ ఆర్థిక సహాయం అందించడం జరిగింది.ఎంపీపీ రవీందర్ గౌడ్ మాట్లాడుతూ గడ్డివాములు ఉన్న దగ్గర రైతులు జాగ్రత్తగా ఉండాలని తెలిపారు.ఎలాంటి ప్రమాదాలు జరగకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో గడ్డపోతరం ఎంపీటీసీ జానా బాయి, నల్తూరు ఉప సర్పంచ్ రమేష్, దప్పు చంద్రయ్య, ఈశ్వరయ్య మల్లయ్య, శివ, వై .శ్రీకాంత్, గోల శేకర్, భాస్కర్, నవీన్ ,శేఖర్, శ్రీకాంత్ నర్సింగ్, సాయి, హరీష్ గ్రామస్తులు పాల్గొన్నారు.బాధిత కుటుంబ సభ్యులు ఆర్థిక సహాయం అందించినందుకు ఎంపీపీ రవీందర్ గౌడ్ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

# ప్రజాపాలన ద్వారా దరఖాస్తుల స్వీకరణపై అవగాహన కార్యక్రమం




రాయికోడ్ , సూర్య మేజర్ న్యూస్ మండల కేంద్రమైన రాయికోడ్ లో మంగళవారం నాడు ఎంపీడీవో కార్యాలయంలో ప్రజాపాలన అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది, ఈ కార్యక్రమంలో మహాలక్ష్మి పథకం, రైతుభరోసా పథకం, గృహ జ్యోతి పథకం, ఇందిరమ్మ ఇళ్ల పథకం, చేయూత పథకం అమలు,దరఖాస్తుల స్వీకరణ పై అధికారులకు, పంచాయతీ కార్యదర్శులకు,పంచాయతీ సిబ్బందికి, అవగాహన కల్పించడం జరిగింది. ఈ సందర్భంగా జడ్పీటీసీ మల్లికార్జున్ పాటిల్ మాట్లాడుతూ మెరుగైన పాలన అందించి ప్రభుత్వ పథకాలను అర్హులైన వారందరికీ అందించేందుకు ప్రజాపాలన కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. జహీరాబాద్ ఆర్డీవో వెంకట్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన ఆరు గ్యారెంటీ పథకాలను అమలు చేసేందుకు గాను డిసెంబర్ 28వ తేదీ నుండి జనవరి 6వ తేదీ వరకు గ్రామ పంచాయతీ కార్యాలయలలో ప్రత్యేక కౌంటర్ లు ఏర్పాటు చేసి అర్హులైన వారందరి నుండి దరఖాస్తులను స్వీకరించడం జరుగుతుందని తెలిపారు. ఎంపీడీఓ వెంకటేశం మాట్లాడుతూ పథకాల అమలు,దరఖాస్తుల స్వీకరణపై ప్రజలకు అవగాహన కలిగేలా అని గ్రామాల్లో దడోరా వేయించి,అందరూ సమన్వయంతో పనిచేయాలని పంచాయతీ కార్యదర్శులకు,పంచాయతీ సిబ్బందికి సూచించారు. ఈయొక్క కార్యక్రమంలో జహీరాబాద్ ఆర్డీవో వెంకట్ రెడ్డి, బీసీ వెల్ఫేర్ స్పెషల్ ఆఫీసర్ జగదీష్, జడ్పీటీసీ ల ఫోరమ్ జిల్లా అధ్యక్షుడు మల్లికార్జున్ పాటిల్, ఎంపీపీ మమత అశోక్, తహశీల్దార్ శ్రీనివాస్, ఎంపీడీఓ వెంకటేశం, సీనియర్ అసిస్టెంట్ రాంకిషన్, పలు గ్రామాల సర్పంచ్ లు,పంచాయతీ కార్యదర్శులు,పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ సభల ద్వారా లబ్ధిదారుల ఎంపిక ఎంపిడిఓ రాములు

జిన్నారం మేజర్ న్యూస్:జిన్నారం మండలంలో ఈ నెల 28వ తేదీ నుంచి వచ్చే నెల ఆరో తేదీ వరకు6గ్యారంటీల అమలు కు ప్రజాపాలన కార్యక్రమంలో భాగంగా గ్రామసభలను ఆయా గ్రామాలలో నిర్వహించి లబ్ధిదారుల నుంచి దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందని మండల అభివృద్ధి అధికారి రాములు మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

# ప్రజా పాలన కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలి

## బొల్లారం పురపాలక సంఘం చైర్మన్ కొలన్ రోజా బాల్ రెడ్డి



జిన్నారం మేజర్ న్యూస్:బొల్లారం పురపాలక సంఘం కార్యాలయంలో పురపాలక సంఘం చైర్ పర్సన్ కొలన్ రోజా బాల్ రెడ్డి అధ్యక్షతన, వైస్ చైర్మన్ అంతిరెడ్డి అనిల్ రెడ్డి, సంగారెడ్డి మున్సిపల్ కమిషనర్ ఏర్పాటుచేసిన ప్రజా పాలన కార్యక్రమ నిర్వహణ, అవగాహన సమావేశం నిర్వహించారు. ప్రజా పాలన కార్యక్రమ నిర్వహణ బొల్లారం పట్టణంలో ని 22 వార్డ్ లలో డిసెంబర్ 28 నుండి జనవరి 6 వరకు 8 రోజులు ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం 12గంటల వరకు, మధ్యాహ్నం 2 గంటల నుండి సాయంత్రం 6గంటల వరకు వార్డు సభలు నిర్వహించి నిర్దేశించిన దరకాస్తు ఫారంలను లబ్ధిదారులకు ఇవ్వడం, వారి నుండి దరఖాస్తులను స్వీకరించడం జరుగుతుందన్నారు.దరఖాస్తు ఫారాలను షెడ్యూల్లో పొందుపరిచిన 8 రోజులలో ఒక రోజు వార్డ్ లలో జరిగే వార్డు సభలలో టీమ్ లీడర్ గా నియమించబడిన అధికారి పాల్గొనటం జరుగుతుందన్నారు .కౌన్సిల్ సభ్యులు, ప్రజాప్రతినిధులు, అధికారులు అందరూ ఇట్టి ప్రజా పాలన కార్యక్రమాన్ని ప్రజలలో విస్తృత ప్రచారం చేయాలని ఆమె కోరారు.మున్సిపల్ కమిషనర్ సంగారెడ్డి మాట్లాడుతూ ప్రజా పాలన వార్డు సభలు షెడ్యూల్ ప్రకారం నిర్వహించడం జరుగుతుందని, వార్డ్ జనాభాకు తగిన విధంగా ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా కౌంటర్లను ఏర్పాటు చేసి సిబ్బందిని నియమించడం, ప్రజల నుండి స్వీకరించిన దరఖాస్తులను రిజిస్టర్ లో నమోదు చేసి ప్రభుత్వ మార్గదర్శకాలు ప్రకారం సంబంధిత దరఖాస్తులను ఆన్లైన్లో పొందుపరచటం జరుగుతుందని ప్రతిరోజు టీం సభ్యులు వార్డులోనే ఉండి దరఖాస్తులు స్వీకరిస్తారు అనే విషయాన్ని వార్డు లోని ప్రజలందరికీ మెప్మా సిబ్బంది స్వయం సహాయక సంఘాల ద్వారా ప్రజలకు తెలియజేయవలసినదిగా కోరారు. ఈ సమావేశంలో కౌన్సిల్ సభ్యులు, కోఆప్షన్ సభ్యులు ,వైస్ చైర్మన్ అంతిరెడ్డి అనిల్ రెడ్డి, కమిషనర్ సంగారెడ్డి, ఆర్ ఓ శ్రీధర్, మున్సిపల్ మేనేజర్ నిర్మలారెడ్డి,ప్రజా పాలన టీం లీడర్లు మున్సిపల్ డి ఈ ఈ , ఏఈ , టీపీస్, అంగన్ వాడి, మున్సిపల్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# విద్యాశాఖను గాలికి వదిలేసిన ప్రభుత్వం

## – బిఆర్ఎస్వి శాతవాహన యూనివర్సిటీ ఇంచార్జ్ చుక్క శ్రీనివాస్



కోహెడ మేజర్ న్యూస్: రామచంద్రపురం గ్రామంలో భారత రాష్ట్ర సమితి విద్యార్థి విభాగం శాతవాహన యూనివర్సిటీ ఇంచార్జ్ చుక్క శ్రీనివాస్ మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రంలో నూతన ప్రభుత్వం ఏర్పడి రెండు వారాలు గడుస్తున్న ఇప్పటివరకు కీలకమైన విద్యాశాఖ మంత్రి లేకుండానే ప్రభుత్వం ఏర్పాటయింది.పేదవారికి విద్య అందని ద్రాక్షగా ఉండే కానీ 2014 లో కెసిఆర్ ప్రభుత్వం ఏర్పడ్డ తర్వాత తెలంగాణ రాష్ట్రంలో విద్యా విధానంలో నూతన ఓరవడిని సృష్టించింది 1000 దాకా గురుకులాలను ప్రవేశపెట్టి ప్రతి పేద విద్యార్థికి విద్యను అందుబాటులోకితీసుకురావడం జరిగింది విద్యార్థులకు ఉదయం పూట అల్పాహారం కార్యక్రమాన్ని కూడా చేపట్టింది. ఈ ప్రభుత్వం ఏర్పడినప్పటి నుండి విద్యాశాఖ మంత్రి లేదు విద్యాశాఖ పై సమీక్షలు లేవు కార్పొరేట్ విద్యాసంస్థలు వచ్చే సంవత్సరం అడ్మిషన్లు ఇప్పటికే ప్రారంభించుకోడం జరిగింది ఇప్పటి నుండే డొనేషన్ల పేరుతో కార్పొరేట్ విద్యాసంస్థలు అధిక ఫీజుల దోపిడితో అడ్మిషన్లు తీసుకుంటుంది కార్పొరేట్ విద్యాసంస్థల ఫీజుల నియంత్రణకు అడ్డు అదుపు లేకుండా పోయింది.విద్యాశాఖ మంత్రి లేకుండా ఇప్పటివరకు విద్యాశాఖ పై సమీక్ష కూడాచేయలేకపోయారు.కార్పొరేట్ విద్యాసంస్థల ఆగడాలకు పేద మధ్యతరగతి తల్లిదండ్రులు అధిక ఫీజులు కట్టలేక తీవ్ర ఒత్తిడికి లోనవుతుంటారు ప్రభుత్వం విద్యాశాఖ మంత్రి నియమించి వీటి అన్నింటి పై సమీక్షను నిర్వహించే తీరిక ఈ ప్రభుత్వానికి లేదా ? అసలు ఈ ప్రభుత్వం విద్యాశాఖను గాలికి వదిలేసి విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడుతుంది విద్యా వ్యాపారానికి అడ్డుకట్టలు వేసేది ఎప్పుడు ఫీజుల నియంత్రణపై సమీక్ష నిర్వహించేది ఎప్పుడు? విద్యా సంవత్సరం పూర్తిగా వస్తుంది రానున్నది పరీక్షల కాలం ఇప్పటికైనా విద్యా శాఖను ఏర్పాటు చేసి విద్యార్థులు చివరి సంవత్సరము పరీక్షలకు హాజరయ్యేటప్పటికి హాల్ టికెట్లు ఇవ్వకుండా కార్పొరేట్ విద్యాసంస్థలు ఫీజులు అధిక స్థాయిలో కట్టించుకోవడానికి తల్లిదండ్రుల విద్యార్థులపై తీవ్రమైన ఒత్తిడిని పెంచుతుంది తల్లిదండ్రులు గాని విద్యార్థులు గాని విద్యాశాఖ మంత్రి ని సంప్రదిస్తామంటే ఈ రాష్ట్ర ప్రభుత్వంలో విద్యాశాఖ మంత్రి లేరు విద్యార్థుల బాధలు అధిక ఫీజులు కట్టలేని తల్లిదండ్రుల బాధలు ఎవరికి చెప్పుకోవాలి ?అసలు ఈ ప్రభుత్వం విద్యాశాఖను ఏర్పాటు చేస్తుందా? లేదా ? విద్యాశాఖ నిర్వహించే శక్తి సామర్థ్యాలు ఉన్న వారు లేరా ? అని ప్రశ్నించారు త్వరలో విద్యాశాఖ మంత్రినీ నియమించి విద్యార్థుల పట్ల ఈ ప్రభుత్వనికి ఉన్న చిత్తశుద్ధిని నిరూపించుకోవాలి . లేదంటే విద్యార్థి ఉద్యమాల ద్వారా విద్యాశాఖ మంత్రిని నియమించుకునే పరిస్థితి ఈ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి ఏర్పడుతుంది.

## క్రిస్మస్ పండుగ వేడుకలో పాల్గొన్న మండల మాజీ కాంగ్రెస్ యూత్ అధ్యక్షుడు బాసిత్ పటేల్



రాయికోడ్ , సూర్య మేజర్ న్యూస్ ఘనంగా నిర్వహించిన క్రిస్మస్ పండుగ వేడుకలు మండలంలోని యేసు క్రీస్తు జన్మదినం సందర్భంగా రాయికోడ్ మండలంలోని సిరూర్ గ్రామంలో చర్చిలో క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు, కేక్ కట్ చేసి క్రీస్తు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు ఈ సందర్భంగా ముఖ్య అతిథులుగా రాయికోడ్ మండల యూత్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు బాసిత్ పటేల్ హాజరై క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు, కేక్ కట్ చేసి సంఘు సభ్యులకు, తినిపించారు, ఈయొక్క కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ మాజీ యుత్ అధ్యక్షుడు బాసిత్ పటేల్,సంజీవులు,శాంతన్న,సిరోమణి, రమేష్, అబ్రాహం,అనిల్,అమృత్, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ సంగమేశ్వర మందిరంలో దత్త జయంతి ఉత్సవాలు



సదాశివపేట సూర్య మేజర్ న్యూస్ : దత్త జయంతి ఉత్సవాలను పురస్కరించుకొని స్థానిక శ్రీ సంగమేశ్వర మందిరంలో ఆలయ కమిటీ భజన భక్త బృందం ఆధ్వర్యంలో పూజారులు జి మోహన్ రావు, బి ఎన్ శంకర్ రావుల సారథ్యం లో మంగళవారం నాడు దత్త జయంతి ఉత్సవాలను ప్రత్యేక పూజలు నిర్వహించరు. మహిళవిభాగం శ్రీమతి లీలావతి మోహన్ రావు వారి భక్త బృందాల ఆధ్వర్యంలో దత్త కీర్తనలతో దత్తజోల కార్యక్రమం ద్వారా పట్టణంలో ఇంటింటికి వెళ్లి బిక్షాటన సేకరించి ఆలయం చేరుకుంటారు. సాయంత్రం 6 గంటలకు డోలారోహణం ప్రత్యేక పూజలు నిర్వహించి పాల్గొన్న భక్తులందరికీ తీర్థ ప్రసాదాలతో పాటు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా పూజారులు మాట్లాడుతూ మహిమానితుడు శ్రీ దత్తాత్రేయుడని ఆయనను భక్తితో పూజిస్తే కష్టాలు తొలగిపోతాయని. కోరిన కోరికలు నెరవేరుతాయనినమ్మకం భక్తితో పూజించి స్వామివారి కృపకు పాత్రులు కావాలన్నారు ఆ దత్తాత్రేయుని కృపతో ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని వేడుకున్నారు. ఈ ధార్మిక కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే తనయుడు టిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు చింత సాయినాథ్. ఆలయ కమిటీ భక్త బృందం కౌన్సిలర్ అకుల శివకుమార్. రామ్ రెడ్డి. మారేపల్లి శివ కుమార్. మా శెట్టి వీర ప్రతాప్. మునిగి మల్లేశం. సుధాకర్ పరమేశ్వర. ప్రభు కుమార్. శ్రీనివాస్ గుప్తా. సుబ్రహ్మణ్యం. సంగమేశ్వర్ రెడ్డి. మణికంఠ. శంకర్ రెడ్డి. విజయ్ కుమార్. సాయి తేజ.మహిళా విభాగం మాజీ కౌన్సిలర్ అకుల మంజుల. జయంతి. చంద్రకళ. మీనా. స్వప్న. శాంత కుమారి. నాగ శైలజ. ఆకుల శోభారాణి. అన్నపూర్ణ. వసంత. తదితర భక్త బృందం పాల్గొన్నారు.

# ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో

# కేవల్ కిషన్ ముదిరాజ్ 63వ వర్ధంతి



పాపన్నపేట మేజర్ న్యూస్: మండల కేంద్రంలో కామ్రేడ్ కేవల్ కిషన్ వర్ధంతి మంగళవారం నాడు నిర్వహించారు. మండల ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో కేవల్ కిషన్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ముదిరాజ్ నాయకులు మాట్లాడుతూ.. కేవల్ కిషన్ పేద ప్రజల కోసం నిరంతరం కృషి చేశారన్నారు. భూమి కోసం వెట్టి చాకిరి విముక్తి కోసం ఆయన చేసిన సేవలు మరువలేనివని కొనియాడారు. కాగా 1960 డిసెంబర్ 26వ తేదీన మెదక్ జిల్లా చేగుంట సమీపంలోని పొలం పల్లి వద్ద రాత్రి 11:30 గంటలకు మృతి చెందారు. అయితే ఈయనను భూస్వాములు హత్య చేసి రోడ్డుప్రమాదంలో చనిపోయాడని చిత్రీకరించారని అనుమానిస్తున్నారు. ఆ రోజుల్లోనే తహసీల్దార్ ఉద్యోగం వస్తే కూడా వదులుకుని పేదల పక్షాన నిలబడి అందరి గుండెల్లో స్థానం సంపాదించుకున్నరని గుర్తు చేసుకున్నారు. పెత్తందారుల భూస్వాములకు ఎదురు నిలిచి ప్రజా సమస్యలు పరిష్కరించారన్నారని చెప్పారు. ఈ కార్యక్రమంలో మండల ముదిరాజ్ సంఘం అధ్యక్షులు ముశెట్టి కిష్టయ్య, ముదిరాజ్ యువజన సంఘం మండల అధ్యక్షుడు కుర్తివాడ కిరణ్, ప్రధాన కార్యదర్శి కర్రెల వెంకటేశం, ఉపాధ్యక్షుడు బాచారం గణేశ్, కోరబోయిన బాల్ రాజ్, విగ్నేష్ , రమేశ్, శ్రీశైలం, రవి, తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ సభలు ఆరోగ్యారంటీలు అమలు చేసే వేదికలు



చేగుంట మేజర్ న్యూస్ :- ప్రభుత్వం గత ఎన్నికలలో ఇచ్చిన ఆరు గ్యారెంటీల హామీని నెరవేర్చాలన్న ఉద్దేశంతో నిర్వహించే గ్రామ సభలు ,ఆ పథకాలను అమలు చేసే వేదికలుగా నిలిచేలా అధికారులు పనిచేయాలని చేగుంట మండల ప్రత్యేక అధికారి జమ్లా నాయక్ ,తూప్రాన్ ఆర్డిఓ జయచంద్రారెడ్డి లు అన్నారు. మంగళవారం చేగుంట మండల ప్రజా పరిషత్ సమావేశ మందిరంలో నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా గ్రామసభల ద్వారా ప్రజా మస్యలను పరిష్కరించాలని ఈ నెల 28 నుండి జనవరి 6 వరకు నిర్వహిస్తున్న గ్రామసభలను ప్రజలు వినియోగించుకోవాలన్నారు .ప్రభుత్వం గత ఎన్నికలలో ఇచ్చిన ఆరు హామీలలో ప్రస్తుతం ఐదు హామీలైన మహాలక్ష్మి ,రైతు భరోసా, గృహజ్యోతి, ఇందిరమ్మ ఇండ్లు, చేయూత పథకాలను అమలు చేయాలని, గ్రామసభల ద్వారా ప్రజల నుండి దరఖాస్తులను తీసుకోనున్నట్లు వారు తెలిపారు. ప్రజలు తమకు ముందుగా ఇచ్చిన దరఖాస్తుఫారాలను పూర్తి చేసి, గ్రామపంచాయతీలలో నిర్వహించే సభలలో అధికారులకు అందజేయాలన్నారు .దరఖాస్తులు అందిన వెంటనే అధికారులు తప్పనిసరిగా దరఖాస్తుదారులకు రసీదు ఇవ్వాలన్నారు. ప్రజలు దరఖాస్తు తో పాటు అధార్ కార్డు, రేషన్ కార్డులు ప్రతులను తప్పనిసరిగా జత చేయాలన్నారు. ఈ గ్రామ సభలు ఉదయం 8 గంటల నుండి 12 గంటల వరకు, మధ్యాహ్నం 2 గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు జరుగుతాయన్నారు .గ్రామసభల నిర్వహణ కోసం గ్రామపంచాయతీ అధికారులు ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా సదుపాయాలను కల్పించాలన్నారు. 100 కుటుంబాలకు ఒక కౌంటర్ చొప్పున ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ గ్రామసభలు నాలుగు నెలలకు ఒకసారి నిర్వహించనున్నట్లు వారు తెలిపారు. ప్రజలు ఈ అవకాశాన్ని వినియోగించుకుంటూ ,అధికారులకు సహకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో చేగుంట ఎంపీపీ మాసుల శ్రీనివాస్ జెడ్పిటిసి ముదాం శ్రీనివాస్ ,తహసిల్దార్ గీయవున్నీసా బేగం, సర్పంచులు, కార్యదర్శులు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# తెలంగాణ రాష్ట్ర బీజేపీ సహా ఇంచార్జి అరవింద్ మినన్, ఈటెల రాజేందర్ గారిని మర్యాదపూర్వకంగా కలిసిన పులిమామిడి రాజు



సదాశివపేట సూర్య మేజర్ న్యూస్ : తెలంగాణ రాష్ట్ర ఎన్నికల అనంతరం సంగారెడ్డి జిల్లా కేంద్రంలోని బీజేపీ పార్టీ కార్యాలయనికి బీజేపీ తెలంగాణా రాష్ట్ర సహ ఇంచార్జ్ అరవింద్ మీనన్ గారు , ఎన్నికల కమిటీ చైర్మన్ ఈటెల రాజేందర్ గారు విచ్చేసిన సందర్భంగా ఈ రోజు సంగారెడ్డి నియోజకవర్గ బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి పులి మామిడి రాజు గారు వారిని మర్యాద పూర్వకంగా కలవడం జరిగింది. తదనంతరం వారు రాజన్నగారితో మాట్లాడుతూ నియోజకవర్గంలో గతంలో కంటే ఈసారి బీజేపీ ఓటింగ్ శాతం పెరిగిందని ఇంకా కష్టపడి వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో ఎంపీ అభ్యర్థులను గెలిపించే దిశగా పని చేయాలనీ ప్రోత్సహించడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో ఉమ్మడి మెదక్ జిల్లాకి సంబంధించిన వివిధ నియోజకవర్గల ఎమ్మెల్యే అభ్యర్థులు మరియు సంగారెడ్డి జిల్లా అధ్యక్షులు నరేందర్ రెడ్డి, మెదక్ పార్లమెంట్ ఇంచార్జ్ కోపూరి సంగమేశ్వర్, బీజేపీ రాష్ట నాయకులు కొండాపురం జగన్, విష్ణువర్ధన్ రెడ్డి, నెమలి కొండ వేణు మాధవ్, మురళీ యాదవ్, పంజా విజయ్ కుమార్, ప్రభాకర్, ఎన్ శ్రీనివాస్, తిర్మల్, సుధాకర్, భువన్, బోయిని రమేష్, తాలెల్మా రాము తదితరులు పాల్గొన్నారు.

# నిమ్మ ధర్మారెడ్డి మృతి సీపీఐ పార్టీకి తీరని లోటు

## -మృతదేహంపై పార్టీ జెండా కప్పి నివాళులర్పించిన సీపీఐ నాయకులు



బెజ్జంకి, సూర్యన్యూస్: సీపీఐ మండల నాయకుడు నిమ్మ ధర్మారెడ్డి మృతి పార్టీకి తీరని లోటని సీపీఐ జిల్లా కార్యదర్శి మంద పవన్ సంతాపం వ్యక్తం చేశారు. మంగళవారం చికిత్స పొందుతూ పరిస్థితి విషమించి మృతి చెందిన నిమ్మ ధర్మారెడ్డి మృత దేహానికి సీపీఐ జిల్లా కార్యదర్శి మంద పవన్, కార్యవర్గ సభ్యులు పోతిరెడ్డి వెంకటరెడ్డి, మండల కార్యదర్శి బోనగిరి రాపేష్,ఏఐఎస్ఎఫ్ జిల్లాధ్యక్షులు సంగెం మధు సీపీఐ పార్టీ జెండా కప్పి పూలతో నివాళులర్పించారు. అనంతరం సీపీఐ నాయకులు,కార్యకర్తలు మృతుని అంత్యక్రియలలో పాల్గొన్నారు. సీపీఐ రాష్ట్ర నాయకుడు మల్లేష్,ఏఐఎస్ఎఫ్ మాజీ రాష్ట్ర సహాయ కార్యదర్శి బోనగిరి మహేందర్,జిల్లా అధ్యక్షులు సంగెనీ మధు,కరీంనగర్, సిద్దిపేట జిల్లా సీపీఐ కార్యవర్గ కౌన్సిల్ సభ్యులు సురేందర్ రెడ్డి,సదాశివ,వనేశ్, పద్మ,సంజీవ రెడ్డి,బెజ్జంకి మండల సీపీఐ నాయకులు దొంతరవేని మహేష్,శ్రవణ్, రాకేష్,చరణ్,హరీష్,నర్సయ్య,కనకయ్య తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా పాలన సక్సెస్ చేసేలా చేపట్టండి

## ఆఫీసర్లు నిర్లక్ష్యం చేయొద్దు
## ఎస్సీ కార్పొరేషన్ ఇడి రామానుజచార్యులు



మునిపల్లి, మేజర్ న్యూస్: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఆరు గ్యారంటీ పథకాల్లో భాగంగా ఈనెల 28వ తేదీ నుంచి జనవరి 6 వరకు నిర్వహించే ప్రజాపాలన ప్రోగ్రామ్ను సక్సెస్ చేయాలని ఎస్సీ కార్పొరేషన్ ఇడి, మండల స్పెషలాఫీసర్ రామానుజచార్యులు అధికారులను ఆదేశించారు.ఈ సందర్భంగా మంగళవారం నాడు మునిపల్లి ఎంపీడీఓ కార్యాలయంలో ఆయా శాఖల అధికారులతో మీటింగ్ నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రజాపాలన అంటే ఏంటో ప్రజలకు వివరించాలని అధికారులకు సూచించారు. ఈ ప్రోగ్రామ్లో అధికారులకు, ప్రజాప్రతినిధులు, ప్రజలు సహకరించాలని కోరారు. అలాగే ఆరు గ్యారంటీ పథకాల సందర్భంగా దరఖాస్తు చేసుకునే లబ్దిదారులకు ఎలాంటి ఇబ్బందుల్లేకుండా ముందుగానే అన్ని ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. అదే విధంగా మండలంలోని రెండు టీంలుగా ఎంపీడీఓ, తహసీల్దార్ల పర్యవేక్షణలో నిర్వహిస్తునట్లు తెలిపారు. గ్రామ సభకు ముందురోజుల చాటింపు వేయించేలా చూడాలని సంబంధిత పంచాయతీ స్పెషలాఫీసర్ల ను ఆదేశించారు. మహిళలకు ప్రత్యేకంగా కౌంటర్లు ఏర్పాటు చేయాలన్నారు. ఈ సమావేశంలో ఎంపీడీఓ డాక్టర్ హరినందన్ రావు, తహసీల్దార్ తెన్మోళి, ఎంపీఓ అంజనీదేవి, ఆయా శాఖల అధికారులు, గ్రామాల స్పెషలాఫీసర్లు తదితరులు పాల్గొన్నారు.

# పేటలో మారుమోగిన అయ్యప్ప శరణు ఘోష



పెద్ద శంకరంపేట మేజర్ న్యూస్ : మండల కేంద్రమైన పెద్ద శంకరంపేట లో అయ్యప్ప శరణు ఘోషతో మారు మ్రోగి పోయింది సోమవారం రాత్రి ప్రసన్న కత్తి స్వామి ఇంట్లో అయ్యప్ప మహా పడిపూజను చారి గురుస్వామి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. రంగురంగుల పూలు విద్యు ది విద్యుత్ దీపాలతో ఏర్పాటుచేసిన మంటపంలో వినాయకుడు సుబ్రహ్మణ్య స్వామి అయ్యప్ప విగ్రహాలను ప్రతిష్టించి ధూప దీప నైవేద్యాలు సమర్పించి అయ్యప్ప పడిపూజను ఘనంగా నిర్వహించారు. రామన్న గురుస్వామి శ్రీహరి గురుస్వామిల ఆధ్వర్యంలో నిర్వహించిన భజన కార్యక్రమం అందరినీ ఎంతగానో ఆకట్టుకుంది.అయ్యప్ప భక్తుల శరణు ఘోషలతో ఆ ప్రాంతమంతా అయ్యప్ప నామస్మరణతో మారుమోగిపోయింది పూజానంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు కార్యక్రమంలో గురుస్వాములు మురళి పంతులు, పరంధాం, రామ్మూర్తి, సుధీర్, సురేంద్ర, తిరుమల రాజు సాయిరాం గురుస్వాములతో పాటు అయ్యప్ప భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.